**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 2 ఏప్రిల్, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : నగరాలు, పట్టణాల్లో ఆశీళ్ళ వసూళ్ళను రద్దు చేయాలని కోరుతూ...**

రాష్ట్రంలో నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో చిరు వ్యాపారుల నుండి 'ఆశీళ్ళు' పేరుతో భారీగా ఫీజులు కాంట్రాక్టర్ల ద్వారా వసూలు చేస్తున్నారు. దీనివల్ల స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం తక్కువే. కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు జేబులు నింపుకుంటున్నారు. అదే సమయంలో తోపుడు బళ్ళమీద వర్తకం చేసే చిరు వ్యాపారులనుండి కాంట్రాక్టర్లు అధికమొత్తంలో బలవంతపు వసూళ్ళు చేస్తున్నారు. రెక్కల కష్టమీద ఆధారపడే చిరు వ్యాపారుల నుండి ఈ ఆశీళ్ళ వసూళ్ళు చేయడం తగదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారుల ప్రయోజనాల కొరకు రూపొందించిన వివిధ పత్రాల్లోనూ, కోర్టు తీర్పుల్లోనూ చిరు వ్యాపారులకు చట్ట బద్ధంగా రక్షణ కల్పించాలని, రుణ సదుపాయాలు కల్పించాలని ఆదేశాలున్నాయి. బడా కంపెనీలకు రాయితీలిచ్చే ప్రభుత్వం స్వయం ఉపాధితో జీవించే చిరు వ్యాపారులపై మాత్రం భారాలు మోపడం గర్హనీయం. గతంలోనే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ ఆశీళ్ళ వసూళ్ళను రద్దు చేసి చిరు వ్యాపారులకు ఉపశమనం కల్పించారు. ఇదే తరహాలో రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో శాశ్వతంగా ఆశీళ్ళ వసూళ్ళను రద్దు చేసి చిరు వ్యాపారులను ఆదుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి